క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

సిరిసిల్లటౌన్: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించడం హర్షణీయమని ఐసీడీఎస్ కార్యకర్తలు పేర్కొన్నారు. పట్టణంలో గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏఐటీయూసీ అంగన్‌వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత, ప్రధాన కార్యదర్శి కొండికొప్పుల పద్మ, ట్రెజరర్ ఓరగంటి శ్యామల, సైదా షఫీ, శాంత, సరోజన, పద్మ, రాధ, రేణుక, లక్ష్మీ, సరళ, చిట్టి, వనజ, ఆయాలు లక్ష్మీ, నీలిమా, రజిత తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి



ఎల్లారెడ్డిపేట: మండలంలో మూడు రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు కోరారు. హైదరాబాద్‌లో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాచర్ల గొల్లపల్లి నుంచి అక్కపల్లి వరకు, గిద్దె చెరువు నుంచి రాజన్నపేట రోడ్డుకు, కోరుట్లపేట రోడ్డు నుంచి సింగసముద్రం మీదుగా.. సముద్ర లింగాపూర్ వరకు రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. దీనికి మంత్రి సీతక్క దృష్టికి తీసుకుకెళ్లి నిధులు మంజూరు చేయనున్నట్లు ప్రభాకర్‌గౌడ్ హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, మాజీ సర్పంచ్ పడిగెల రవీందర్, షకీల్, రాజు తదితరులున్నారు.

ఇటలీ అమ్మాయి.. వేములవాడ అబ్బాయి



వివాహం చేసుకున్న వేములవాడ అబ్బాయి శ్రీకర్‌రావు, ఇటలీ అమ్మాయి ఫెదరిక్

వేములవాడ: ఇటలీ వధువు, వేములవాడ వరుడు.. పెద్దల సాక్షిగా గురువారం ఒక్కటయ్యారు. వేములవాడ పట్టణంలోని సాయినగర్‌కు చెందిన శ్రీకర్‌రావు ఇటలీకి చెందిన ఫెదరిక్ బుధవారం రాత్రి వివాహం చేసుకున్నారు. తెలుగు సంప్రదాయాల ప్రకారం ఈ వివాహం జరిగింది. వివాహానికి ఇరుపక్షాల బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపారావు, హైకోర్టు రిటైర్డ్ జడ్జి నిరంజన్‌రావు వధూవరులను ఆశీర్వదించారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన



ముస్తాబాద్‌లో ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ వసంధర దేవి

ముస్తాబాద్: ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలలో మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు ఇంటర్మీడియెట్ విద్య మండల సంయుక్త కార్యదర్శి, ప్రత్యేకాధికారి వసుంధరదేవి అన్నారు. ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను గురువారం పరిశీలించారు. ఫెయిలైన విద్యార్థులను గుర్తించి తరగతులకు హాజరయ్యేలా అధ్యాపకులు పనిచేయాలన్నారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపకులు, తదితరులున్నారు.

ఆలయ గ్రానైట్ దాతకు సన్మానం



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో ఫ్లోరింగ్‌కు గ్రానైట్‌ను అందించిన దాత, ఎన్ఆర్ఐ రాధారపు సత్యంను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్టి సోంకుమార్‌ను సైతం సన్మానించారు. బొమ్మకంటి రవి, నంది కిషన్, బొమ్మకంటి భాస్కర్, బొమ్మకంటి వెంకన్న, బొమ్మకంటి అశోక్, బండారి బాల్‌రెడ్డి, పెంటం శ్రీనివాస్, బాధ రమేశ్, నర్సాగౌడ్, మహమ్మద్ సల్మాన్, పెద్ద వేణు, భాస్కర్ పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో కార్మికుల ర్యాలీ



వేములవాడ : జెండా ఎగురవేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

కార్మికుల హక్కులు సాధించుకోవాలి



ఎల్లారెడ్డిపేట : వెంకటాపూర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



గంభీరావుపేట: మేడే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, తదితరులు



తంగళ్లపల్లి: జిల్లెలలో నాయకులు, కార్మికులు



కోనరావుపేట : కనగర్తిలో ..



రుద్రంగిలో ..



చందుర్తిలో జెండా ఎగురవేస్తున్న కార్మికులు



బోయినపల్లిలో మేడే వేడుకల్లో నాయకులు, కార్మిక నాయకులు

సిరిసిల్లటౌన్/వేములవాడ/గంభీరావుపేట/ బోయినపల్లి/రుద్రంగి/కోనరావుపేట/తంగళ్లపల్లి/ ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/వీర్నపల్లి: పెత్తందార్ల పెట్టుబడి వ్యవస్థపై పోరాడితేనే కార్మికుల హక్కులు సాధిస్తామని వక్తలు స్పష్టం చేశారు. గురువారం మే డే వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్ నేతృత్వంలో మే డే వేడుకలు నిర్వహించారు. ప్రణాళిక సంఘం మాజీ వైస్‌చైర్మన్ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మాజీ టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు పాల్గొన్నారు. బీవైనగర్ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కూరపాటి రమేశ్ బీవైనగర్‌లోని కార్యాలయంలో ఎర్ర జెండాను ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్మిక భవనం సీపీఐ కార్యాలయంపై, పెద్దబజారులో హిందూ సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో, సిరిసిల్ల డైయింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఏఐఎఫ్‌టీయూ న్యూ ఆధ్వర్యంలో జాతీయ నాయకుడు ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి దశరథం జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కళాశాల వందలాదిగా కార్మికులు పాల్గొనగా కార్మికులు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంఘటిత, అసంఘటిత కార్మికుల సంఘం, జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించగా రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ మాదాసు బలరాం, బియ్యంకార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మే డేర్యాలీ..

పట్టణంలోని కార్మికవాడల్లో ఎర్రజెండాలు ఎగురవేశారు. ప్రధాన కూడళ్లు ఎరుపు వర్ణ తోరణాలతో అలంకరించారు. సీపీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు, ఆటపాటలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఎర్రజెండాలతో, కార్మికుల నినాదాలతో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సుభాష్‌నగర్‌లో..

ఏఐటీయూసీ కార్మిక భవన్ సుభాష్‌నగర్‌లో మే డే వేడుకలు నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ బలరాం, సీనియర్ సీపీఐ నాయకులు నల్ల చంద్రమౌళి, అజ్జ వేణు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాశారు..

కార్మికుల హక్కులను బీజేపీ సర్కారు కాలరాసిందని ఏఐఎఫ్‌టీయూ న్యూ జాతీయ నాయకుడు ప్రసాద్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో ..

వేములవాడ,గంరావుపేట, బోయినపల్లి, రుద్రంగి, కోనరావుపేట, తంగళ్లపల్లి,ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట,ఇల్లంతకుంట, వీర్నపల్లి మండలాల్లో మేడే కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా ఎర్ర జెండాలతో అలంకరించి కార్మికుల దినోత్సవం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు తీశారు. పలు సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించారు.

కులగణన నిర్ణయంపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు



తంగళ్లపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసున్న కాంగ్రెస్ నాయకులు



వేములవాడ రూరల్: హన్మాజీపేటలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి: కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన చేసేందుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సత్తు శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, భరత్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, బైరినేని రాము, రాజేశ్వర్ రావు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: మండలంలోని హన్మాజిపేటలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, రేవంత్, మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు తీగల ఎల్లయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, చిలుక ప్రభాకర్, మ్యాక స్రవంతి, హరినందన్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మల్లేశం, సంపత్, శారద తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, కాంగ్రెస్ యువజన శాఖ మండల అధ్యక్షుడు రంజానీ నరేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, వుచ్చిడి బాల్‌రెడ్డి, ప్రశాంత్, మిడిదొడ్డి భాను, అంజనేయులు, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్, నాయకులు బాబు, ముక్క శంకర్, లక్ష్మి, బుచ్చాగౌడ్, బాలయ్య, గుల్లపల్లి లక్ష్మారెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కులగణన చేపట్టాలని కోరుతూ పీఎం మోడీ ప్రకటనతో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పటాకులు పేల్చి సంబరాలు నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సూర నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బొమ్మడి స్వామి, ఉపాధ్యక్షుడిగా నలిమెల ప్రకాశ్, కోశాధికారిగా సూర అశోక్, కార్యదర్శిగా పంతం కిషన్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైనా నూతన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు సన్మానించారు.

హోటల్‌లోకి దూసుకెళ్లిన కారు



వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి కరీంనగర్ – సిరిసిల్ల ప్రధాన రహదారిలో నాంపల్లి వద్ద కారు అదుపుతప్పి హోటల్‌లోకి దూసుకెళ్లింది. కరీంనగర్ నుంచి వెళ్తున్న కారు హోటల్‌లోకి దూసుకెళ్లగా యజమాని దండుగుల స్వరూపకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో నాంపల్లి వద్ద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



వీర్నపల్లి: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెడతానపల్లి చంద్రమౌళి అధ్వర్యంలో సీఎం సహాయనిధి చెక్కును గురువారం అందజేశారు. రామగిరి ధనలక్ష్మికి రూ.28,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఇక్కడ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మండల నాయకులు తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ

కోనరావుపేట: మాజీ జనశక్తి దళ నాయకుడు కాశవేణి మొండయ్య విగ్రహాన్ని మండలంలోని సుద్దాలలో గురువారం ఆవిష్కరించారు. మొండయ్య కుటుంబ సభ్యులు అతని జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేయగా కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, కోనరావుపేట ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. కొలనూర్ సింగిల్‌విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేశ్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేశ్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి, మాజీ ఎంపీపీ అంజయ్య తదితరులున్నారు.

విచారణ తర్వాతే ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు

ముస్తాబాద్: ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ అనంతరమే బేడ బుడగ జంగాలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రాలను అందించిందని బేడ బుడగజంగాల సంఘం బాధ్యుడు కడమంచి రవి స్పష్టం చేశారు. మండలకేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ కొందరు నాయకులు రాజీవ్ యువవికాసం ఇంటర్వ్యూలకు వెళ్తున్న బేడబుడగ జంగాల యువకులను అడ్డుకోవడం సరికాదన్నారు. జిల్లాల్లో ఉన్న బేడబుడగ జంగాలకు ప్రభుత్వం ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను అందజేసిందని, మండలంలో తమకు అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారన్నారు. అభ్యంతరాలుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదన్నారు. పెద్ద వెంకటి, శ్రీనివాస్, రాజేశ్, రాజు, పూర్ణచందర్, చందు తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన బైక్.. వ్యక్తికి గాయాలు



గాయపడిన కరుణాకర్

ఇల్లంతకుంట: బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన అన్నల్ దాస్ కరుణాకర్ స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. వంతడుపుల గ్రామంలో రోడ్డు పక్కన చెట్టును ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు.

ఎల్‌వోసీ మంజూరు



సిరిసిల్లటౌన్: పట్టణంలోని 34వ వార్డుకు చెందిన కోడం సుజాత భర్త రాజు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వారి కుటుంబ పరిస్థితిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. హాస్పిటల్ వైద్యులతో మాట్లాడారు. రూ.2 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. మాజీ కౌన్సిలర్ దార్ల సందీప్ చేతుల మీదుగా ఎల్‌వోసీ అందజేశారు.

కుల బహిష్కరణపై కేసు

ముస్తాబాద్: చీకోడుకు చెందిన పల్లపు గుట్టయ్యను కులబహిష్కరణ చేసిన పెద్దమనుషులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ గురువారం తెలిపారు. గుట్టయ్యకు చెందిన భూమి విషయంలో జరుగుతున్న పంచాయితీలో, తమ మాట వినడం లేదని పంచాయతీ పెద్దలు ఆగ్రహించి కుల బహిష్కరణ చేసినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గుట్టయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట : మాట్లాడుతున్న ఎంఈవో కృష్ణహరి



ఇల్లంతకుంట: క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి కృష్ణహరి అన్నారు. అక్కపల్లిలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. 40 రోజుల పాటు జరిగే శిబిరంలో స్పోకెన్ ఇంగ్లిష్ ద్వారా ఆంగ్లంలో మంచి ప్రావీణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక హైస్కూల్ మైదానంలో రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. మే 31వ వరకు శిక్షణ ఉంటుందని, వాలీబాల్ వేసవి శిక్షణలో 35 మంది బాలికలు, 30 మంది బాలురు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాసరెడ్డి, వాలిబాల్ ఫ్రాంచెస్ నాగుల వెంకటేశ్, ఒజ్జల అభిరాం, సీనియర్ క్రీడాకారులు గడ్డి శివమణి, పెంతల వేణు, రమేశ్, తిరుపతి తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి బాలబాలికలకు ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, క్రీడల్లో ఉచిత వేసవి శిక్షణ బిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని తెలిపారు. మే 31వరకు బాలబాలికలకు గాలిపెల్లి హైస్కూల్‌లో వాలీబాల్, కబడ్డీలో శిక్షణ ఉంటుందన్నారు. యువజన సంఘం అధ్యక్షుడు గోవికారి నరేశ్, కార్యదర్శి ఎంద్ర సాయి గణేశ్, సంఘం సభ్యులు, బాలబాలికలు పాల్గొనారు.

డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి



సుధాకర్‌రెడ్డి



తిరుపతి

చందుర్తి: డీటీఎఫ్(డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) జిల్లా అధ్యక్షుడిగా అవురం సుధాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వంగ తిరుపతిలను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి ప్రకటనలో తెలిపారు. జిల్లా శాఖ 4వ వార్షిక కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా ఎండీ సలావుద్దీన్, సుజాత, సురేష్, కార్యదర్శులుగా విష్ణుప్రసాద్, కారంపూరి రాజేశం, చక్రపాణి, ఆడెపు గణేష్, రాష్ట్ర కౌన్సిలర్లుగా రాజేశ్వర్‌రావు, ఉమారాణి, బూర సదానందం, శంకర్, దొంతుల శ్రీహరి, గుర్రం కృష్ణారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, ఎర్ర సత్యనారాయణ, గడ్డం లక్ష్మారెడ్డి, ఆడెపు రాజేశం, నర్సయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడఅర్బన్: ప్రధానమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



గంభీరావుపేట: మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

గంభీరావుపేట: దేశంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో గురువారం బీజేపీ నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్‌రెడ్డి, నాయకులు కృష్ణకాంత్ యాదవ్, కోడె రమేశ్, విఘ్నేష్, దేవేందర్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ నందికమాన్ వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యుడు హేశ్, చంద్రగిరి ప్రశాంత్, శంకర్, జింక శ్రీనివాస్, రమేశ్, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: దేశవ్యాప్తంగా కులగణనకు ముందుకురావడంతో ప్రధాని నరేంద్రమోదీకి బీజేపీ నాయకులు గురువారం క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, దుంపెన స్రవంతి, నంది నరేశ్, పారిపెల్లి సంజీవరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: కేంద్ర ప్రభుత్వం జనగణన, కుల గణన చేపడుతామని ప్రకటించడంపై ముస్తాబాద్‌లో బీజేపీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సొల్ల క్రాంతి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కుడుకల జనార్దన్, శ్రీనివాస్‌రావు, గోపి, తిరుపతి, సత్యంరెడ్డి, మీస శంకర్, మహేశ్, సత్యం, హరీశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు జింక వెంకటి, దూర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



వేములవాడ అర్బన్ : విద్యార్థులను సన్మానిస్తున్న సంఘం నాయకులు



కోనరావుపేట : కనగర్తిలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం ఆరెపల్లిలో ఆరె క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం డిక్షనరీలు అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సిలివేణి ప్రశాంత్, ఇటిక్యాల లింగం, ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాల ముస్తాబాద్‌లో గురువారం ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల, వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేటలో పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను గ్రామస్తులు, నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. దుమాలలో 576 మార్కులు సాధించిన రామిండ్ల అర్పిత, నిక్షిత, పల్లవి, ఖానాపురం నెలవంకలు జిల్లా స్థాయి మార్కులు సాధించగా, వారిని శాలువాతో సత్కరించారు. రాగట్లపల్లికి చెందిన మందాటి సాకేశ్‌ను మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కదిరే రజిత, ప్రధానోపాధ్యాయులు గంగయ్య, తదితరులున్నారు.

పది టాపర్‌కు నగదు ప్రోత్సాహకం

చందుర్తి : మండలంలోని బండపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 522 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిన నిదానపు మాధురికి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేశ్‌బాబు నగదు ప్రోత్సాహక బహుమతిని గురువారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆనందరెడ్డి, ఉపాధ్యాయులు రాంచంద్రం, భూపతి, మహేశ్, శ్రీధర్ రావు, కమలాకర్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తి, నిజామాబాద్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెరిట్ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఎంఈవో మురళీనాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

కులగణన చారిత్రాత్మకం

ముస్తాబాద్: దేశంలో జన, కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్‌గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.